7TV ఫోకస్ న్యూస్

విలేకరులు కావలెను

7TV ఫోకస్ న్యూస్

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న 7tv ఫోకస్ న్యూస్ పత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 94906 17567

ఎడిటర్ : మరే చిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 18 బుధవారం , ఆగస్టు 05, 2026 , పేజీలు - 5 వెల : 2 /-

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



'అమరజీవి జలధార' గోదావరి జిల్లాల తాగునీటి సమస్యకు పరిష్కారం: పవన్ కల్యాణ్

జల్ జీవన్ మిషన్ కింద అమలవుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు

తీరప్రాంతాల్లోని 33 లక్షల మందికి సురక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం

నిర్దేశిత వ్యవధిలోనే నిర్మాణాలను పూర్తి చేయాలన్న పవన్

అమరావతి,ఆగస్టు 4 :
జల్ జీవన్ మిషన్ కింద చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఈ ప్రాజెక్టు **మిగతా 2లో...**

పారదర్శకంగా పోలీస్ ఉద్యోగ నియామకాలు

- పరీక్షల నిర్వహణపై ప్రత్యేక నిఘా

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు 4 : పోలీస్ ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 7,437 పోస్టుల భర్తీ ప్రక్రియకు ఎలాగైనా భంగం కలిగించాలని కొన్ని రాజకీయ పార్టీలతో పాటు ఇతర శక్తులు ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు సీఎం దృష్టికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. నియమ, నిబంధనలనుసరించి ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాతో పాటు అన్ని ప్రక్రియల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీని ఆదేశించారు. కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ఎలాంటి దుష్ప్రచారం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని మోసం చేసే దళారులు, నకిలీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా అకౌంట్లపై సైబర్ క్రైమ్ విభాగంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ పూర్తయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ, ఇంటలీజెన్స్ విభాగం పూర్తి
మిగతా 2లో...



ట్రంప్ తాజా సుంకాలు చట్టవిరుద్ధం

కోర్టులో వ్యాజ్యం వేసిన అమెరికా రాష్ట్రాలు



వాషింగ్టన్,ఆగస్టు 4 : భారత్ సహా 60 వాణిజ్య భాగస్వామ్య దేశాల నుంచి దిగుమతి అవుతున్న వస్తువులపై 10 నుంచి 12.5 శాతం వరకూ కొత్తగా సుంకాలు విధించాలని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై అమెరికాలోని ఇరవై ఐదు రాష్ట్రాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈ సుంకాలు అక్రమమైనవని, ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసిన దిగుమతి పన్నుల స్థానంలో ట్రంప్ ప్రభుత్వం వీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేసిందని ఆరోపించాయి. సుంకాల విధింపును కొట్టివేయాలని, వాటిని చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించి ఇప్పటికే వసూలు చేసిన సొమ్మును తిరిగి వాపసు చేసేలా చూడాలని యూఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌లో దాఖలు చేసిన వ్యాజ్యంలో ఆ రాష్ట్రాలు అభ్యర్థించాయి. 59 రాష్ట్రాలు, యూరోపియన్ యూనియన్‌పై గత నెలలో విధించిన సుంకాలు అమెరికా దిగుమతు లలో 99.4 శాతం వాటాను కలిగి ఉన్నాయని రాష్ట్రాలు వాదించాయి. కార్మికులతో బలవంతంగా పనులు చేయించి తయారు చేసిన వస్తువుల దిగుమతులను ఆపాలని కోరినప్పటికీ ఆయా దేశాలు పట్టించుకోలేదని ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. 'సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలిన తర్వాత **మిగతా 2లో...**

తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

- మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

హైదరాబాద్,ఆగస్టు 4 : బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్య లు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని **మిగతా 2లో...**





పోటెత్తుతున్న వరద..

2లో.

వేగంగా నిండుతున్న శ్రీశైలం డ్యామ్

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మకు పోటెత్తుతున్న వరద

నాగార్జునసాగర్ ఇన్‌ఫ్లో 900 క్యూసెక్కులు

గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..

15 ఏళ్లలోపు పిల్లలకు ఎక్కువ ప్రమాదం

జ్వరం తర్వాత మెదడుపై దాడి చేసే అవకాశం

టీకా, ప్రత్యేక మందు ప్రస్తుతం లేవు

లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి

కీటకాల నుంచి రక్షణే ప్రధాన నివారణ


2లో.

పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం

13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు

కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు

కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం

ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు

నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్టు 4 :
ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫోస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. **మిగతా 2లో...**

జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!

ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు

రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం

దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు

గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం



న్యూఢిల్లీ,ఆగస్టు 4 :
దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. **మిగతా 2లో...**

ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు 4 :
తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-÷బైర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. **మిగతా 2లో...**

అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు

కమిషనర్ లేక గాలిలోద

దీపంలా వైద్యవిధాన పరిషత్

సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్,4 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక **మిగతా 2లో...**

తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

మొదటిపేజీ తరువాయి

మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు.

తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

పారదర్శకంగా పోలీస్ ఉద్యోగ నియామకాలు

మొదటిపేజీ తరువాయి



అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. సమావేశంలో సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ వివి.శ్రీనివాస రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

పోటెత్తుతున్న వరద..

హైదరాబాద్,ఆగస్టు 4 :

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి కృష్ణా నది వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఐదు రోజుల క్రితం ప్రవాహం ప్రారంభమైన సమయంలో 820 అడుగులుగా ఉన్న నీటిమట్టం, నిన్న సాయంత్రానికి 855.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం డ్యామ్‌లో 92.048 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఈ సాయంత్రానికి ఈ నిల్వలు 100 టీఎంసీల మార్కును దాటుతాయని ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.శ్రీశైలం జలాశయం: జూరాల నుంచి సోమవారం 2.21 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, రాత్రి సమయానికి శ్రీశైలానికి 1.55 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. రోజుకు లక్ష క్యూసెక్కులకు పైగా వచ్చే ఈ వరద ఉద్ధృతి మరో నాలుగైదు రోజులు కొనసాగవచ్చని శ్రీశైలం డ్యామ్ సీఈ కబీర్ బాషా తెలిపారు.ఎగువ కర్ణాటక ప్రాజెక్టులు: ఆలమట్టి డ్యామ్‌లోకి 1,25,855 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, దిగువకు 1.50 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టులోకి 1,28,954 క్యూసెక్కులు వస్తుండగా, 1,40,880 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.జూరాల ... తుంగభద్ర: నారాయణపూర్ నుంచి వస్తున్న నీటికి భీమా నది వరద జలాలు తోడవడంతో జూరాలకు ఏకంగా 1.92 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. వచ్చిన వరదను దృష్టిలో ఉంచుకొని జూరాల నుంచి 2,21,765 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. తుంగభద్ర డ్యామ్‌లోకి 57,785 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది.నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 136 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఎగువ నుంచి 900 క్యూసెక్కులు వస్తున్నాయి. పులిచింతలలో 28.91 టీఎంసీల నీటినిల్వ ఉంది. ప్రకాశం బ్యారేజీలోకి 6,958 క్యూసెక్కులు చేరుతుండగా, 6,499 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



మొదటిపేజీ తరువాయి

పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

తీరప్రాంతాల్లోని దాదాపు 33 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు పవన్ వివరించారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్దేశిత వ్యవధిలోనే కీలక నిర్మాణాలను పూర్తి చేసి, ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తీరప్రాంత ప్రజల తాగునీటి భద్రతను నిర్ధారించడంలో జల్ జీవన్ మిషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొనియాడారు.

జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్..

మొదటిపేజీ తరువాయి

లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు.తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్దిష్ట సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు.బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత అందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ పక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

ట్రంప్ తాజా సుంకాలు చట్టవిరుద్ధం

మొదటిపేజీ తరువాయి

ట్రంప్ ప్రభుత్వం కుటుంబాలు, వ్యాపారాలపై కొత్త టారిఫ్‌లతో భారం మోపాలని మరోసారి ప్రయత్నిస్తోంది' అని న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ ఓ ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం తన చర్యను ఏ విధంగా సమర్థించుకుంటున్నప్పటికీ తాను కోరుకున్న దేశాలపై అధిక సుంకాలు విధించేందుకు దేశాధ్యక్షుడికి అధికారం లేదని అమెరికా చట్టం, రాజ్యాంగం స్పష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు. ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా న్యాయస్థానంలో వ్యాజ్యం వేసిన రాష్ట్రాలలో న్యూయార్క్, కాలిఫోర్నియా, ఇల్లినాయిస్, మాసాచూసెట్స్, వాషింగ్టన్, విల్మింగ్టన్ సహా 18 రాష్ట్రాలు, కెంటుకీ, పెన్సిల్వేనియా గవర్నర్లు ఉన్నారు. విముక్తి దినోత్సవం సందర్భంగా ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా న్యాయస్థానం గతంలో తీర్పు ఇవ్వడంతో 1974వ సంవత్సరపు వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద కొత్తగా ముందుకు తెచ్చిన టారిఫ్‌లు గత నెల నుంచే అమలులోకి వచ్చాయి. ఈ కొత్త సుంకాల కారణంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, జపాన్, నార్వే, తైవాన్, చైనాలపై బాగా ప్రభావం పడుతుంది. కాగా ట్రంప్ తన కార్యనిర్వాహక అధికారాన్ని అతిక్రమించారంటూ రెండు చిన్న వ్యాపార సంస్థల తరపున లిబర్టీ జస్టిస్ సెంటర్ కూడా విడిగా వ్యాజ్యాన్ని వేసింది. బలవంతంగా పనులు చేయిస్తున్నారన్న పేరుతో ప్రభుత్వం సుంకాలను భారీగా పెంచిందని, ఇది వినియోగదారులపై అధిక ఆర్థిక భారాన్ని మోపిందని న్యూయార్క్ గవర్నర్ కాథీ హోచల్ విమర్శించారు.

గుజరాత్‌లో చండీపుర వైరస్‌తో 22 మంది మృతి..

గుజరాత్,ఆగస్టు 4 :


గుజరాత్‌లో చండీపుర వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటివరకు 22 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరో 35 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. సాధారణ జ్వరంలా మొదలయ్యే ఈ ఇన్‌ఫెక్షన్ కొన్ని గంటల్లోనే మెదడుపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉండటంతో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అసలు చండీపుర వైరస్ అంటే ఏంటి? ఇది ఎలా వ్యాపిస్తుంది? లక్షణాలు ఏంటి? చికిత్స ఉందా? తెలుసుకుందాం..

ఏంటీ వైరస్?

రాబ్డోవిరిడే కుటుంబానికి చెందినదే ఈ చండీపుర వైరస్ (సీహెచ్‌పీవీ). దీన్ని తొలిసారి 1965లో భారత్‌లో గుర్తించారు. వర్షాకాలంలో ఎక్కువగా కనిపించే శాండ్‌ఫ్లై (ఇసుక ఈగ) వల్ల ఇది వ్యాపిస్తుంది. మనుషుల నుంచి మనుషులకు ఈ వైరస్ సోకినట్లు ఇప్పటివరకు ఆధారాలు లేవు.

ఎవరికి ఎక్కువ ప్రమాదం?

ఈ వైరస్ ఎక్కువగా 15 ఏళ్లలోపు చిన్నారులపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, శాండ్‌ఫ్లైలు ఎక్కువగా ఉండే చోట్ల ప్రమాదం అధికంగా ఉంటుంది. వర్షాకాలంలో ఈగల సంఖ్య పెరగడంతో వైరస్ వ్యాప్తి కూడా ఎక్కువగా కనిపిస్తుంది.



మొదట కనిపించే లక్షణాలు ఏవి?

ప్రారంభంలో ఈ వైరస్‌ను గుర్తించడం కాస్త కష్టం. ఎందుకంటే మొదట సాధారణ వైరల్ జ్వరంలాగే కనిపిస్తుంది. జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం, ఫ్లూ లక్షణాలు ఉంటాయి. ఈ దశలో చాలామంది సాధారణ జ్వరంగా భావించే అవకాశం ఉంటుంది.

ఎందుకు ప్రమాదకరం?

కొంతమంది చిన్నారుల్లో వైరస్ చాలా వేగంగా మెదడుపై దాడి చేస్తుంది. దీంతో మెదడు వాపు (ఎన్‌సెఫలైటిస్) వస్తుంది. ఆ తర్వాత పరిస్థితి గంటల వ్యవధిలోనే విషమించవచ్చు.

తీవ్రమైన లక్షణాలు ఇవీ..

మూర్ఛ, స్పృహ కోల్పోవడం, కోమాలోకి వెళ్లడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందుల వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని కేసుల్లో ఆసుపత్రిలో చేరిన 48 నుంచి 72 గంటల్లోనే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

చికిత్స ఉందా?

ప్రస్తుతం చండీపుర వైరస్‌కు ప్రత్యేకంగా పనిచేసే మందు లేదు. టీకా కూడా అందుబాటులో లేదు. రోగికి కనిపించే లక్షణాలను బట్టి చికిత్స అందిస్తారు. శ్వాస, రక్తపోటు వంటి కీలక అవయవాల పనితీరును నిలకడగా ఉంచే ప్రయత్నం చేస్తారు. అందుకే లక్షణాలు కనిపించగానే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లడం కీలకం.

ఎలా జాగ్రత్త పడాలి?

చండీపుర వైరస్‌కు ప్రత్యేక టీకా లేకపోవడంతో నివారణే ఉత్తమ మార్గం. శాండ్‌ఫ్లై కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు పూర్తి చేతులు కవర్ అయ్యేలా దుస్తులు వేయాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కీటకనాశక ద్రావణాలు, దోమతెరలు ఉపయోగించాలి. జ్వరం, వాంతులు, మూర్ఛలు కనిపిస్తే వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.

ఎందుకు అప్రమత్తంగా ఉండాలి?

చండీపుర వైరస్ చాలా అరుదుగా కనిపించినా, ఒకసారి సోకితే వేగంగా తీవ్ర స్థితికి చేరుకునే ప్రమాదం ఉంది. అందుకే పిల్లల్లో సాధారణ జ్వరంతో పాటు నాడీ సంబంధిత లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని నిపుణులు సూచిస్తున్నారు.

పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

మొదటిపేజీ తరువాయి

3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్లు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు

హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ-ఈం÷ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

మొదటిపేజీ తరువాయి

గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ÷ఎఖ పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ÷ఎఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷-లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

గోల్డ్ షాపులో చోరీ.. దొంగ ఎవరో తెలిస్తే షాక్!

కర్ణాటకలో వింత ఘటన జరిగింది. తుమకూరులో ఉన్న ఓ జువెలర్స్ దొంగతనం జరగ్గా సిబ్బంది పోలీసులకు కంప్లైంట్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అయితే ముందుగా CCTV ఫుటేజ్ చెక్ చేశారు. అందులో ఓ ఎలుక ఒక్కొక్కటిగా ఉంగరాలు, ఆభరణాలను ఎత్తుకెళ్లడం గమనించారు. చివరకు దాని బొరియలో చూడగా 10 ఉంగరాలు, 3 చైన్లు (రూ.10లక్షలు) కన్పించడంతో ఆశ్చర్య పోవడం వారి వంతైంది. ఇంతకీ ఆ ఎలుక బంగారు ఆభరణాలను ఎందుకు ఎత్తుకెళ్లింది అంటారు

వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ జపంతో రుద్రాభిషేకం



తుగ్గలి, ఆగస్టు 4 (7టీవీ ఫోకస్ న్యూస్):మండల కేంద్రం తుగ్గలిలోని శివాలయంలో సోమవారం వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ వరుణ దేవుని కోసం ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య భక్తిశ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి.అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ భజన బృందం భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అవకాడో ఆరోగ్య రహస్యాలు తెలిస్తే విడిచి పెట్టకుండా తింటారు.. ఎన్నో లాభాలు కలుగుతాయి..


అవకాడో ఇటీవలి కాలంలో ఆరోగ్యకరమైన ఆహారంగా విపరీతమైన ఆదరణ పొందుతోంది. ఫిట్‌నెస్‌పై అవగాహన పెరగడంతోపాటు బరువు నియంత్రణకు ఉపయోగపడే ఆహారాల జాబితాలో అవకాడోకు ప్రత్యేక స్థానం లభించింది. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటంతోపాటు బరువు తగ్గే ఆహార ప్రణాళికల్లో కూడా దీనిని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అవకాడోను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. అవకాడోలో 20కిపైగా విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి5, విటమిన్ బి6 సమృద్ధిగా లభిస్తాయి. అలాగే మెగ్నిషియం, మాంగనీస్, రాగి, ఇనుము, జింక్, ఫాస్ఫరస్, విటమిన్ ఎ వంటి పోషకాలు కూడా ఇందులో ఉంటాయి.గుండె ఆరోగ్యానికి..అవకాడోలో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఒలీక్ యాసిడ్ అనే ఆరోగ్యకరమైన కొవ్వు శరీరంలోని వాపులను తగ్గించడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు. ఈ కారణంగా అవకాడో గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని, అవకాడో నూనెను వంటల్లో కూడా ఉపయోగించవచ్చని తెలియజేస్తున్నారు. అవకాడో శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ఇది ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్), ట్రైగ్లిజరైడ్ల స్థాయిలను తగ్గించి, హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిలను పెంచడంలో దోహదపడుతుందని చెబుతున్నారు. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇది ఉపయోగపడుతుంది.సులభంగా తీసుకోవచ్చు.. అవకాడోను రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. దీనిని సలాడ్లు, అవకాడో టోస్ట్ లేదా ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. అవకాడో మృదువైన, క్రీమీ స్వభావం కలిగి ఉండటంతో ఇతర పదార్థాలతో సులభంగా కలిసిపోతుంది. వెల్లుల్లి, ఉప్పు, నిమ్మరసం వంటి పదార్థాలతో కలిపి గ్వాకమోలే అనే ప్రసిద్ధ డిప్‌ను కూడా తయారు చేసుకోవచ్చు. అవకాడోలో అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం ఉంటుంది. పొటాషియం శరీరంలోని కణాల పనితీరుకు అవసరమైన ఖనిజం. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటంతోపాటు గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో దోహదపడుతుంది.కీళ్ల నొప్పులు తగ్గేందుకు..అవకాడో సారాలు కీళ్ల నొప్పుల, వాపులతో బాధపడే ఆస్టియోఆర్థరైటిస్ రోగులకు కొంత ఉపశమనం కలిగిస్తాయి. అవకాడోను బరువు తగ్గించే ఆహార ప్రణాళికల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులో పీచు పదార్థం అధికంగా ఉండగా కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. దీంతో ఎక్కువసేపు ఆకలి అవకుండా ఉండటానికి సహాయపడటంతోపాటు మొత్తం కేలరీల వినియోగాన్ని తగ్గించడంలో దోహదపడుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు మలబద్ధకం సమస్యను నివారించడంలో సహాయపడుతుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది. అవకాడోలో ల్యూటిన్, జియాజాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే కంటిశుక్లం (క్యాటరాక్ట్), మాక్యులర్ డిజెనరేషన్ వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

ఆకలి అయితే ఏది పడితే అది తినకండి.. ఇవి హెల్దీ స్నాక్స్ తినండి!

ఊబకాయం ఇప్పుడు సమాజంలో అతి పెద్ద సమస్య. ఊబకాయంతో బాధ పడేవారు తినే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా బరువు పెరగకుండా, బరువును తగ్గించుకునేలా హెల్దీ ఫుడ్స్ తినాలి. .అయితే ఆకలి వేసినప్పుడు స్నాక్స్ గా ఎలాంటి హెల్దీ ఫుడ్స్ తినాలి అనేది కూడా తెలియాలి .10 రకాల ఆరోగ్యకరమైన స్నాక్స్ ముఖ్యమైన విషయం ఏమిటంటే కొన్ని స్నాక్స్ ఎంత తిన్నా బరువు పెరగవు. అవి తక్కువ క్యాలరీలు కలిగి, పోషకాలు అధికంగా ఉండి, ఎక్కువసేపు ఆకలి తీరుస్తాయి. ఇక్కడ ఎంత తిన్నా బరువు పెరగని 10 రకాల ఆరోగ్యకరమైన స్నాక్స్ ఏమిటి అనేది తెలుసుకుందాం.కీరా దోసకాయ ముక్కలు కీరా దోసకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఉప్పు, మిరియాల పొడితో తింటే కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది.క్యారెట్ ముక్కలు క్యారెట్ ముక్కలలో ఫైబర్ అధికంగా ఉండి, తింటే కడుపు నిండుగా అనిపిస్తాయి. ఆపిల్ ముక్కలు ఆపిల్‌లో కూడా ఫైబర్, విటమిన్లు ఉన్నాయి. రోజుకు ఒకటి రెండు తిన్నా సమస్య లేదు. ప్రతీ రోజు ఒక్క యాపిల్ తినటం అలవాటు చేసుకోండి. ఇక డాక్టర్ అవసరం ఉండదు.పాప్‌కార్న్ ఎయిర్ ఫ్రైడ్ పాప్డ్ పాప్‌కార్న్ కూడా బెస్ట్ స్నాక్. ఇందులో తక్కువ క్యాలరీలు ఉంటాయి. బటర్, ఉప్పు లేకుండా తినండి. అదే మంచిది.టమాటా ముక్కలు టమాటాలలో నీరు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి చల్లుకుని తినండి. బీన్స్ సలాడ్ బీన్స్ సలాడ్ లో ఉడికించిన చిక్కుళ్లు ఫైబర్, ప్రోటీన్ ఇస్తాయి. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలిపి తింటే చాలా బాగుంటాయి.పుచ్చకాయ ముక్కలు పుచ్చకాయలో నీరు ఎక్కువ, క్యాలరీలు తక్కువ. వేసవిలో బెస్ట్ స్నాక్ గా దీనిని చెప్పవచ్చు. దొరికితే ఏ సీజన్ లో అయినా మితంగా తింటే మంచి ఫలితం ఉంటుంది.బీట్ రూట్ ముక్కలు బీట్ రూట్ ముక్కలు క్రంచీగా ఉండి, జీర్ణక్రియకు మంచిది. దీంతో శరీరానికి కావాల్సిన రక్తం పడుతుంది. ఇది మన ఆరోగ్య సంరక్షణకు దోహదం చేస్తుంది.లెట్యూస్ సలాడ్‌గా తింటే బాగుంటుంది. దీనిలో క్యాలరీలు దాదాపు లేవు. తక్కువ ఫ్యాట్ ఉండే పెరుగు గ్రీక్ యోగర్ట్ లేదా తక్కువ ఫ్యాట్ పెరుగు ప్రోటీన్ అధికం. పండ్లు కలిపి తినవచ్చు.

ఉపాధి కూలీల కొరకు ముఖ్యమైన కడలి స్థలం కేటాయించాలి,,

7,,న్యూస్,,ఫోకస్,, 4/8/2026/నారాయణపేట జిల్లా పట్టణము నందు నారాయణపేటకు ఉపాధి కొరకు వచ్చే వ్యవసాయ రైతు కూలీలు. మేస్త్రి కూలీలు . వివిధ రకాల కార్మికులు ప్రతిరోజు నారాయణపేటకు ఉపాధి కొరకు వస్తుంటారు కానీ వారికి సరైన పట్టణంలో స్థలాలు లేక ఏ ప్రాంతంలో ఏ వార్డులో ఉపాధి కొరకు పనికి వెతుకుతుంటారు వారందరి కొరకు నారాయణపేట ముఖ్యమైన స్థలంలో ప్రభుత్వం చూయించినట్ల యితే అందరి అవసరాల కొరకు రైతులు అక్కడ ఉపాధి కూలీలను మాట్లాడి తమ యొక్క పొలాలకు గాని వ్యాపారాలకు స్థలాలకు గాని మేస్త్రి పనికి గాని వివిధ ఫంక్షన్లలో ఉపాధి పనికొరకు ఒక అడ్డ అవసరం ఉన్నది ఇది రైతులకు ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది ఒకే స్థలం కు పని కొరకు వస్తే ఇక్కడ పని ఉపాధి కూలీలు దొరుకుతారని అక్కడనే వెతుకుతారు పని అవసరం ఉన్నోళ్లు వెంటనే కూలి మాట్లాడుకుని తమ పనికి వెళ్ళిపోతారు కాబట్టి ఉపాధి కూలీల కొరకు ప్రభుత్వం కూడా సహకరించినట్లు అవుతుందని భారతీయ కిసాన్ సంఘ ద్వారా నారాయణపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగినది ఇట్టి విషయాన్ని మున్సిపాలిటీ చైర్మన్ కి కూడా దృష్టిలో తీసుకొని



వస్తున్నాము కాబట్టి అందరూ కూడా ఇట్టి విషయాన్ని అందరూ సహకరించాలి పార్టీలకు అతీతంగా ఉపాధి పొందు వ్యక్తులకు భరోసా ఇచ్చినట్లు అవుతుంది ఇట్టి విషయాన్ని ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రజల తరపున రైతుల తరపున దృష్టికి తెలుపుతున్న వారు భారతీయ కిసాన్ సాంగ్ తరపున రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. జిల్లా ఉపాధ్యక్షుడు క్యాతంపల్లి శరణమయ్యప్ప జిల్లా సహకార దర్శి ప్రభు మిస్కిన్. నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప పేరపళ్ళ మాజీ సర్పంచ్ శంకర్. మేస్త్రి సంఘం నాయకుడు బుర్ర బసప్ప. ఆనాసారం బాల్రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది

ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

7/ టీవీ,న్యూస్,ఫోకస్,,4/8/2026/నారాయణపేట జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మ్యాతరి గోపాల్‌ను తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీకేఆర్ బాలకృష్ణారెడ్డి, నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను మ్యాతరి గోపాల్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, ఉప సర్పంచ్‌లకు తగిన అధికారాలు, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు.అన్ని



అంశాలను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి శ్రద్ధగా విని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామీణాభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తుందని మంత్రి పేర్కొన్నారు.మంత్రి సానుకూల స్పందనపై మ్యాతరి గోపాల్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి హరి నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా హక్కుల పోరాట యోధుడు కామ్రేడ్ యర్రగుడి ఈశ్వరరెడ్డికి ఘన నివాళి

47వ వర్ధంతి సందర్భంగా యర్రగుడిలో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహణ

తుగ్గలి, ఆగస్టు 4 (7టీవీ ఫోకస్ న్యూస్)::తుగ్గలి మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో ప్రజా సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు కామ్రేడ్ యర్రగుడి ఈశ్వరరెడ్డి 47వ వర్ధంతి వేడుకలు మంగళవారం యర్రగుడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్తూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించి, బహిరంగ సభలో నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు.సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ, పేదలు, భూమిలేని రైతులు, సుగాలి గిరిజనుల హక్కుల కోసం ఈశ్వరరెడ్డి నిరంతరం పోరాటం చేశారని అన్నారు. గ్రామీణాభివృద్ధి, సాగునీటి సదుపాయాలు, విద్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యర్రగుడి పరిసర ప్రాంతాల్లో అటవీ భూములను డి-ఫారెస్టు చేయించి సుమారు 1,200



ఎకరాలను పేదలకు పంపిణీ చేయించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.1967 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కె.బి. నరసప్పపై ఘన విజయం సాధించి 1972 వరకు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారని తెలిపారు. ప్రజల కోసం ఆయన సాగించిన ఉద్యమాలు, సేవా తపన నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆనందబాబు, ఈశ్వరరెడ్డి మనవడు కె. జగదీశ్వర్ రెడ్డి,



రైతు సంఘం జిల్లా నాయకుడు భాస్కర్ రెడ్డి, సిపిఎం మండల అధ్యక్షుడు శ్రీరాములు, సీనియర్ నాయకుడు రంగారెడ్డి, సీఐటీయూ పత్తికొండ మండల అధ్యక్షుడు రవిచంద్ర, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు నబీ రసూల్, సిపిఐ మండల కన్వీనర్ సుల్తాన్, జనవిజ్ఞాన వేదిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కామ్రేడ్ యర్రగుడి ఈశ్వరరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

చెన్నంపల్లిలో ఇంటింటికీ చేరిన తెలుగుదేశం... సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

తుగ్గలి, ఆగస్టు 4 (7టీవీ ఫోకస్ న్యూస్):తుగ్గలి మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ‘ఇంటింటికి తెలుగుదేశం’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేసే లక్ష్యంతో పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి పథకాల వివరాలను తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు మాజీ జిల్లా చైర్మన్ బత్తిని వెంకట్ రాముడు, తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్ప వేణు, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యుడు వెంకటపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా పార్టీ శ్రేణులు ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి



పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో రాజేంద్ర గౌడ్, మా బాషా, అక్బర్ బాషా, కోటేశ్వర్ గౌడ్, లక్ష్మీ ప్రసన్న, మండల ప్రధాన కార్యదర్శి, బూత్ కన్వీనర్ రామయ్య, చంద్రశేఖర్ యాదవ్, కొమ్మ వెంకటేష్, మధుబాబు, లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, కృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు నాయకులకు తమ సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని వారు భరోసా ఇచ్చారు.

తెలంగాణ వ్యాప్తంగా మేఘావృతమైన ఆకాశం - హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన

హైదరాబాద్ :నైరుతి రుతుపవనాలు కదులికలు చురుగ్గా ఉన్నాయి. వీటి ప్రభావంతో హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశముందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. అంతేకాకుండా ఎల్లో అలర్ట్? కూడా జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికప ాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. క్యూములోనింబస్ మేఘాల ప్రభావ ంతో సోమవారం ఉత్తర తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. కామారెడ్డిలో అత్యధికంగా 18.2 సెంటీ మీటర్లు, వికారాబాద్, సంగారెడ్డి వంటి జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైనట్టు అధికారులు ప్రకటించారు. హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం తేలికపాటిగా మొదలైన వర్షం రాత్రికి ఉద్ధృతంగా మారింది. గంటల తరబడి కురిసిన వానతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. రహదారులపై భారీగా



నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అక్కడక్కడ ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైడ్రా, మున్సిపల్ సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో పంపింగ్ మోటార్లతో నీటిని తొలగించే పనులు కొనసాగించారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్, మలక్‌పేట్, చంపాపేట్, చాదర్‌ఘాట్, అసెంబ్లీ, లక్డీ కా పూల్, ఖైరతాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బాచుపల్లి, నిజాంపేట్, కుత్బుల్లాపూర్‌లో కురిసిన వర్షానికి నీరు రోడ్లపైకి చేరడంతో జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు. ఈ వర్షంతో నగర జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మరోవైపు వాతావరణ శాఖ మరో 24 గంటల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్‌తో పాటు మరో 16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు.నగరంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లపై నీళ్లు చేరాయి. ఉదయం ప్రజ జీవనానికి ఏ విధంగా ఇబ్బంది ఉండకూడదని హైడ్రా అర్ధరాత్రి 12 గంటల సమయంలోనూ సేవలందించింది. నగరవ్యాప్తంగా వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో హైడ్రా ణ=ళీ, వీ=ు బృందాలు సేవలు అందించాయి. రహదారుల్లో నిలిచిన వరద నీటిని సాఫీగా డ్రైనేజీల్లోకి పంపేసింది. వర్షం ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని.., క్షేత్ర స్థాయిలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి హైడ్రా అధికారుల సూచనలు చేస్తూ సిబ్బందితో పని చేయించారు. అవసరమైన చోట వెనువెంటనే సహాయక చర్యలతో పరిస్థితులు చేయిదాటిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ నాశనం చేస్తున్నారు

న్యూఢిల్లీ: ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఖండించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం సరైనది కాదని అరవింద్ అన్నారు. విద్యాశాఖ బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించా రు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ సవాల్ విసిరారు. ఎవరి సహకారం లేకుండా రేవంత్ రెడ్డి నామినేషన్ పత్రాలు నింపగలరా అని ప్రశ్నించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని అరవింద్ ఆరోపించారు. కొన్ని పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు లేని



పరిస్థితి ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా సీఎం ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా సందర్శించారా అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయకుండా కొత్త పాఠశాలల నిర్మాణం పేరుతో ప్రభుత్వం కమిషన్ల కోసం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యారంగంపై పెట్టాలని ఎంపీ అరవింద్ డిమాండ్ చేశారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

దమ్మపేట, ఆగస్టు 04 : ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈ నెల 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కరపత్రాలు ఆవిష్కరించడ ం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ ప్రతి గూడె ంలో ఆదివాసి జెండా ఎగురవ ేయాలన్నారు. జాతి ఐక్యతను చాటాలని, తమ జాతి హక్కులను, చట్టాలను రక్షించడానికి బలమైన



ఉద్యమం నిర్మించే దిశగా యువత అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ప్రతి ఒక్క ఆదివాసి జిల్లా ప్రధాన కేంద్రమైన కొత్తగూడెంలో నిర్వహించే భారీ సాంస్కృతిక ర్యాలీకి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర, ఆదివాసి సంక్షేమ రాష్ట్ర నాయకుడు గడ్డం వెంకటేశ్వరరావు, ఆదివాసి యువ నాయకుడు కాకా రమేశ్ పాల్గొన్నారు.

ఫ్యాబ్రిక్ డై, సింథటిక్ కలర్స్‌తో మసాలాల తయారీ

హైదరాబాద్, ఆగస్టు 4 : హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై ఆధ్వర్యంలో మెరుపు దాడులు చేశామని భాగ్యనగర సీపీ సజ్జనార్ (పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు.ఆ మసాలాల్లో హానికర రసాయనాలు..ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాల తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్,



ఇండస్ట్రీయల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు.ఈ మసాలాలతో కేన్సర్..కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో కేన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదమని తెలిపారు. ఽ– ళీూూా ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారం స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

ఇక హద్దులు పక్కాగా..గట్టు పంచాయతీలకు తెర

జమ్మికుంట(కరీంనగర్): నిజాం కాలంలో చేసిన సర్వేను ప్రమాణికంగా తీసు కుని ఇప్పటి వరకు భూముల సరిహద్దులు నిర్ణయిస్తున్నారు. సాధారణంగా ప్రతి 30ఏళ్లకు ఒకసారి భూ సర్వే చేయాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు దానిని నిర్లక్ష్యం చేశాయి. దీంతో ప్రభుత్వ భూములు సైతం కబ్జా కావడంతోపాటు సరిహద్దు వివాదాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూభారతి రీసర్వే ప్రక్రియను అత్యాధునికమైన డీజీపీఎస్ (డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషన్ సిస్టమ్) విధానం ద్వారా నిర్వహిస్తోంది. ఈ సర్వేకు భూ భారతి పోర్టల్ ద్వారా జీపీఎస్ వెరిఫైడ్ ల్యాండ్ మ్యాపింగ్ సాంకే తికతను ఉపయోగిస్తున్నారు. ఉపగ్రహ ఆధారిత అక్షాంశాలు, రేఖాంశాలు ద్వారా భూమి సరిహద్దులను డిజిటల్‌గా లాక్ చేస్తారు. దీనివల్ల ఒకరి భూమిని మరొకరు



క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉండదు.గ్రామా ల్లో ప్రధాన సమస్యలైన గెట్లు జరపడం, ఒకరి భూమిని మరొకరు ఆక్రమించుకోవడం, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, సంక్షేమ పథకాలను దొడ్డిదారిన పొందుతున్నటువంటి వారికి ఈ భూ భారతి చట్టం ద్వారా చెక్ పడనుంది. సాగు భూ ముల రిజిస్ట్రేషన్లలో సరిహద్దు మ్యాప్‌ల ను అను సంధానిస్తూ రాష్ట్ర ప్రభు త్వం సరికొత్త నిబంధన లను అమల్లోకి తెచ్చింది. ప్రతి పట్టా దారుకు భూధార్ అనే పేరుతో ఒక నంబర్‌ను కేటాయి ంచి, వారికి సంబంధించిన పూర్తి భూమి వివరాలు అందు లో పొందుప రుచుతారు.క్యూ ఆర్ కోడ్‌ను కేటాయించి, ఎలోపీఎమ్ విధానం (ల్యాండ్ పార్సిల్ మ్యాప్) ద్వారా రైతులకు సంబంధించిన పూర్తి వివరాలను క్రోడీకరించ నున్నారు. రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి సరిహ ద్దులు ఒకేలా ఉండేలా చూసి వివాద రహిత భూ మిగా గుర్తిసారు. రాష్ట్రవ్యాప్తంగా రీ–సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూమికి ఒక ప్రత్యేక భూధార్ నంబర్‌ను కేటాయిస్తున్నారు. మనిషికి ఆధార్ కార్డు ఎలాగో, భూమికి ఈ భూధార్ కార్డు అలా పనిచేస్తుంది. ఇందులో భూమి విస్తీర్ణం, సరిహద్దుల మ్యాప్ డిజిటల్‌గా లింక్ అయి ఉంటాయి.ప్రతీ మండలంలోని ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంచుకున్న ప్రభుత్వం.. ఆయా గ్రామాల్లో భూభారతి ద్వారా భూముల సర్వేను చేస్తోంది. జిల్లాలోని జమ్మికుంట మండలంలో విలాసాగర్ గ్రామం ప్రభుత్వం ఎంచుకున్న పైలట్ ప్రాజెక్ట్‌ల్లో ఒకటి. విలాసాగర్‌లో మొత్తం 386 సర్వే నెంబర్లు ఉండగా, అందులో 1,423 ఎకరాల 24 గుంటల భూమి ఉంది. 15 సర్వే నంబర్లలో 139 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. 371 సర్వే నంబర్లలో 492 మంది రైతులకు సంబంధించిన 951 ఎకరాల భూమి ఉంది. మిగిలిన 333 ఎకరాల భూమి మానేరు వాగులో భాగంగా అధికారులు తేల్చారు.

నీ సూసైడ్ నోట్ ఆధారంగానే కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం

హైదరాబాద్ :డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గం లో ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని ఆత్మహత్యా యత్నం చేసిన నిరుద్యోగి వేణు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిసి ందే. ఈ మేరకు వేణును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ ద్వారా పరా మర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆత్మహత్యాయత్నం చేసిన వేణుని ఆసుపత్రిలో పరామర్శించి కేటీఆర్ చేత ఫోన్ మాట్లాడిం చగా. వేణుకు ధైర్యం చెప్పిన కేటీఆ ర్ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం లేదని, నోటిఫికేషన్ల కోసమే ఆత్మహత్యాయత్నం చేసుకుంటే.. తాను వ్యక్తిగత ప్రేమ వ్యవహారంతో ఆత్మహత్యాయత్నం చేసిన ట్టు కాంగ్రెస్ ప్రభుత్వం తనపై దుష్ప్రచారం చేస్తోందని వేణు కేటీఆర్‌తో ఆవేదన



పంచుకున్నాడు. మా అమ్మ మానసిక వికలాంగ ురాలు. తనకు సొంత ఇల్లు లేనప్పటికీ కక్ష పూరితంగానే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వ లేదన్నాడు. మా వేణు రాసింది సూసైడ్ నోట్ కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఛార్జ్ షీట్ అని ప్రెస్ మీట్ పెట్టి గట్టిగా మాట్లాడటం జరిగింది. దాని ఆధారంగానే కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తామని, రాగానే దాని ఆధారంగానే న్యాయం చేస్తామని కేటీఆర్ వేణుకు భరోసానిచ్చారు.

'ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షోభంలోకి వ్యవసాయ రంగం

కోదాడ, ఆగస్టు 04 : రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివే యబ డుతుందని, ఎన్నికల్లో రైతులకు అండగా ఉంటామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారు స్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను దగా చేస్తుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలం టూ ముఖ్య నాయకులతో కలిసి ఆర్డీఓ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట సాగు ప్రారంభ దశలో రైతులకు అవసరమైన క్రాప్ లోన్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందన్నారు. గతంలో ప్రతి ఏడాది రైతులు పంట రుణాలను సులభంగా రెన్యువల్ చేసుకునేవారని ప్రస్తుతం బ్యాంకులో పాత రుణ మొత్తం అసలు, వడ్డీతో సహా చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇస్తామని రైతులను తీవ్రంగా వేధి స్తున్నారన్నారు. బ్యాంకులపై ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడం వల్ల రైతులు మళ్లీ ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి



దాపురించిందన్నారు.ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ హామీని నిలబెట్టుకోలేదని, లో వోల్టేజీతో , ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, సకాలంలో నీరందకపోతే పంటలు ఎండిపో వడం ఖాయమని ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ఎరువుల రవాణాకిచ్చే ప్రైవేట్ ఆన్ లారీ (ఎఫ్ ఓ ఎల్) రాయితీని ప్రభుత్వం రద్దు చేయడం దురదృష్టకరమన్నా రు. ఈ నిర్ణయంతో పీఏసీఎస్‌లు, డీలర్లు అదనపు రవాణా ఖర్చులు భరించాల్సి వస్తుందని ఈ భారం రైతుల పైనే పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎరువుల కొరత ఏర్పడి బ్లాక్ మార్కెట్ పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు.

చేనేత మగ్గంతో అద్భుతం - 170 నిమిషాల్లోనే అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర తయారీ

రాజన్న సిరిసిల్ల జిల్లా : రంగురంగుల దారాల ను మగ్గంపై పేర్చి, తమ ఊపిరిని నూలు పోగులుగా మలచి, అద్భుతమైన వస్త్రాలను సృష్టించే వారే చేనేత కార్మికులు. చేనేత అంటే కేవలం ఒక వృత్తి కాదు. తెలం గాణ సంస్కృతి, వారసత్వానికి, కళా వైభవానికి సజీవ రూపం. అలాంటి గొప్ప కళ గురించి ఇప్పుడు విస్తృతంగా మాట్లాడుకునే విధంగా చేశాడు ఈ నేతన్న. అంతే కాకుండా చేనేత వృత్తి గురించి నిరంతరం ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఎంత కళా నైపుణ్యమున్న చేనేత కార్మికుడైనా పట్టు చీరను నేయాలంటే కనీసంగా ఒక్కరోజు పడుతుంది. అలాంటిది కేవలం 170 నిమిషా ల్లో చీరను నేసి అగ్గిపెట్టెలో పట్టే విధంగా రికార్డు నెలకొల్పారు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్. ఆగస్టు 7న అంతర్జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల నేతన్నల కళా నైపుణ్యం, వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ సాహసం చేశారు. అను కున్న సమయం కన్నా ముందుగానే చీరను నేసి, అందరి నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు



హరిప్రసాద్.చేనేత చరిత్రలో మైలురాయి : ఆగస్టు 3న ఉదయం 9:30 గంటలకు పట్టుచీర నేతను హరిప్రసాద్ తన యంత్రంలో పెట్టి ప్రారంభించాడు. 5.5 మీటర్ల పొడవు, 45 అంగుళాల వెడల్పు, 175 గ్రాముల బరువున్న చీరను 170 నిమిషాల్లో అంటే సరిగ్గా 12:20కి వేగంగా పూర్తి చేశాడు. ప్రత్యేక నైపుణ్యంతో ఆ చీరను మడిచి, ప్రముఖుల సమక్షంలో సాధా రణ అగ్గిపెట్టెలో పెట్టి తన ప్రతిభను ప్రదర్శి ంచారు. ఈ చీర తయారీలో సుమారు 10,500 వెఫ్ట్ పోగులు, 1,500 వార్పు పోగులు ఏమాత్రం తీసిపోకుండా సంప్రదాయ చేనేత మగ్గంపైనే ఈ అరుదైన ఘనత సాధించడం చేనేత చరిత్రలో చర్చనీయాంశంగా మారింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్?లో నమోదు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ రికార్డును సాధించడం కోసం హరిప్రసాద్ ఏడాది కాలంగా రోజుకు 3 నుంచి 4 గంటల పాటు సాధన చేసినట్లు తెలిపారు."నేను ఒక సంవత్సర కాలంగా కష్టపడ్డాను. రోజుకు 3 గంటల చొప్పున నేసి చీరల తయారీ చేసేవాడిని. మరమగ్గంతో పోటీ పడాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం సంతోషం గా ఉంది. ఈ చీర 10,500 వెఫ్ట్ పోగులు, 1,500 వార్పు పోగులతో 175 గ్రాముల బరువు ఉంటుంది. గతంలో +–20 లోగో నేసి ప్రధాని మోదీ గారికి పంపాం. 95వ మన్ కీ బాత్ కార్యక్రమంలో నా గురించి, మా సిరిసిల్ల పట్టణం గురించి మోదీ ప్రత్యేకంగా మాట్లాడా రు." – వెల్ది హరిప్రసాద్, చీరను నేసిన కార్మికు డుఒక చీరను ఎంత నైపుణ్యం ఉన్న నేత కార్మికుడు నేసినా కనీసం ఒక రోజు పడుతుంది. మర మగ్గం (ఆధునిక యంత్రం) మీద నేసినా అంతకన్నా ఎక్కువ సమయమే పడుతుంది. అలాంటిది మరమగ్గంతో పోటీ పడి, ఈ ఘనతను సాధించానని చెబుతున్నాడు హరి ప్రసాద్. శరీరంలోని అన్ని అవయవాలను ఏకీకృతం చేస్తే తప్ప ఇంత తక్కువ సమయంలో చీర నేయడం సాధ్యం కాదని చెబుతున్నాడు.

లోకేశ్ ఎందుకు రాజీనామా చేయాలి.. వైసీపీపై మంత్రి అనగాని ధ్వజం



అమరావతి, ఆగస్టు 4 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటం ఆయనకు ఇష్టం లేదని ధ్వజమెత్తారు. (మంగళవారం) అమరావతి వేదికగా మంత్రి అనగాని మీడియాతో మాట్లాడారు. తాము ప్రతిపక్షంలో ఉండగా రైతులతో కలిసి పాదయాత్ర చేశామని ప్రస్తావించారు. చంద్రబాబుపై ఉన్న అక్కసుతో జగన్ అమరావతిపై నాడు విషం చిమ్మారని ఆగ్రహించారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చాక అమరావతిపై జగన్ బురద జల్లారని ఫైర్ అయ్యారు. ముందు రాజధాని అమరావతికి ఒకే అన్నారని.. ఆ తర్వాత మూడు రాజధానులు, మావిగాన్ అన్నారని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో విధ్వంసం తర్వాత అమరావతిలో కట్టడాలు పటిష్ఠతపై తాము రిపోర్టు తీసుకొని రెండేళ్లలో పూర్తి చేశామని స్పష్టం చేశారు.భోగాపురంపై జగన్ అడ్డుపుల్ల వేశారు..అమరావతి నిర్మాణంలో ఉన్న భవనాలు అన్ని త్వరలోనే హ్యాండ్ ఓవర్ చేస్తామని మంత్రి అనగాని చెప్పుకొచ్చారు. దయాగ్రిడ్‌ను భారతదేశంలో తొలిసారిగా ఐకానిక్ బ్రిడ్జిలో వాడామని తెలిపారు. 2015లో భోగాపురం విమానాశ్రయం బేసిక్ డాక్యుమెంట్ తయారైందని అన్నారు. ఆ తర్వాత భోగాపురంపై జగన్ అడ్డుపుల్ల వేశారని దుయ్యబట్టారు. నాడు మహిళలు అని కూడా చూడకుండా అమరావతి రైతులను హింసించారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ రిజైన్ చేయాలని వైసీపీ నేతలు అంటున్నారని.. ఆయన ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. తల్లికి వందనం, మెగా డీఎస్సీ, మెగా పీటీఎం పెట్టినందుకా లోకేశ్ రాజీనామా చేయాలని నిలదీశారు. ఆ పార్టీలో సైకిక్ ప్రాబ్లం ఉన్న నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. స్టాన్‌ఫర్డ్ పేరు పలికే అర్హత కూడా గొడ్డలి పార్టీ నేతలకు లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు.

"సర్"లో సవరణలకు మరో అవకాశం – ఆగస్ట్ 30 వరకు గడువు



అమరావతి, ఆగస్టు 4 : 30 ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ భాగంగా జూన్ 15 నుంచి జులై 24 మధ్య మీ వివరాలు నింపిన ఎన్యూమరేషన్ ఫాంలను బూత్‌స్థాయి అధికారులకు ఇంకా సమర్పించ లేదా? తాజాగా విడుదలైన ముసాయిదా ఓటరు జాబితాలో మీ పేరు లేదా? మీ పేరు జాబితాలో ఉన్నా పేరు, వివ రాలు, చిరునామాల్లో ఏమైనా తప్పులు, సవరిం చాలా? లేకుంటే మార్పులు చేయాలా? జాబి తాలోని అనర్హుల పేర్లపై అభ్యంతరం చెప్పాలా? వీటిపై దరఖాస్తు చేసుకునేందుకు, అభ్యం తరాలు సమర్పించేందుకు ఎన్నికల సంఘం మరోసారి అవకాశం కల్పించింది. ఓటర్లు, రాజకీయ పార్టీల బూత్‌స్థాయి ఏజెంట్లు-దీూా ఎవరైనా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించేందుకు ఆగస్టు 30 వరకూ సమయం ఇచ్చింది."11 పత్రాల్లో ఏదో ఒకటి: నిర్దేశిత గడువులోగా బీఎల్‌వోలకు ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించిన వారిలో చాలా మంది 2002 నాటి ఓటర్ల జాబితాలోని మ్యాపింగ్ కోసం పేర్కొన్న వివరాల్లో లోపాలన్నట్లు ఎన్నికల సంఘం గుర్తించింది. మరికొందరూ అయితే 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగే చేసుకోకుండా ఎన్యూమరేషన్ పత్రాలు ఇచ్చేశారు. ఇలాంటి వాటిని ఎన్నికల సంఘం క్షుణ్ణంగా పరిశీలించి వారికి నోటీసులు ఇస్తోంది. వీరంతా తమ అర్హత నిరూపించుకునేందుకు ఆధార్ కార్డు కాకుండా ఎన్నికల సంఘం సూచించిన 11 పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని పేర్కొంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి లేదా పింఛనుదారుకు జారీ చేసిన ఐడెంటిటీ కార్డు లేదా పింఛను పేమెంట్ ఆర్డర్ గానీ సమర్పించాలి. 1987 జులైకి ముందు ప్రభుత్వ, స్థానిక సంస్థలు, బ్యాంకులు , పోస్టాఫీసు, ఎల్ఐసీ , పీఎస్‌యూలు జారీ చేసిన గుర్తింపు పత్రాలు సమర్పించవచ్చు. అధికారిక జనన ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ , గుర్తింపు పొందిన బోర్డు, విశ్వవిద్యాలయం జారీచేసిన విద్యా సర్టిఫికెట్లు కూడా ఇవ్వొ చ్చు.అర్హులని తేలితే తుది జాబితాలో పేరు: రాష్ట్ర అధికారులు జారీచేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ, అటవీ హక్కుల చట్టం సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ పత్రం, రాష్ట్ర, స్థానిక సంస్థలు తయారు చేసిన ఫ్యామిలీ రిజిస్టర్ పత్రం సమర్పించవచ్చు. ప్రభుత్వం జారీచేసిన భూమి ,ఇంటి కేటాయింపు పత్రం కూడా ఇవ్వొచ్చు. వీటిలో ఏదో ఒకటి సంబంధిత అధికారులకు సమర్పించాలి. వెబ్‌సైట్‌లో లేదా జుజ×చీజు మొబైల్ యాప్‌లోకి వెళ్లి లేదా నేరుగా బీఎల్‌వోలు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలకు ఇవి సమర్పించవచ్చు. వాటిని పరిశీలించి అర్హులని తేలితే అక్టోబరు 3న విడుదల చేసే తుది జాబితాలో పేరు చేరుస్తారు.ఫాం-6ను కొత్తగా ఓటరుగా నమోదయ్యేందుకు ఈ దరఖాస్తు, దాంతో పాటు డిక్లరేషన్ ఫాం సమర్పించాలి. ఫాం-7ను ఓటర్ల జాబితాలో అనర్హుల పేర్లు గమనిస్తే వాటి తొలగింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఫాం-8ను నియోజకవర్గం పరిధిలో ఒకచోట నుంచి మరో చోటకు లేదా ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజ కవర్గంలోకి మారితే ఓటును ప్రస్తుతం ఉన్న చిరునామాకు మార్చుకునేందుకు, ఓటర్ల జాబితాలోని మీ పేరు, వివరాల్లో తప్పులు ఉంటే వాటిని సరిదిద్దేందుకు, ఫొటో ఓటరు గుర్తింపు కార్డులో తప్పొప్పులు ఉంటే వాటిని సరిచేసు కోవటానికి ఈ ఫాంలో దరఖాస్తు చేయాలి.


వైఎస్ జగన్ హయాంలో డెయిరీ రంగం కుదేలు.

న్యూఢిల్లీ: వైస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమ రంగం కుదేలైనట్లు పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సందర్భంగా కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాలు ఏపీలో డెయిరీ రంగం పడిపోయిన తీరును స్పష్టం చేశాయి. వైసీపీ హయాంలో పాల ఉత్పత్తి తగ్గడం, తలసరి పాల లభ్యత క్షీణించడం వంటి అంశాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని వివరించింది.ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పాల ఉత్పత్తి 15.45 మిలియన్ టన్నుల నుంచి 13.95 మిలియన్ టన్నులకు పడిపోయిందని కేంద్రం తెలిపింది. ఒకే సంవత్సరంలో దాదాపు 10 శాతం మేర పాల ఉత్పత్తి తగ్గినట్లు వెల్లడించింది. అదే సమయంలో రోజువారీ తలసరి పాల లభ్యతా 799 గ్రాముల నుంచి 716 గ్రాములకు తగ్గిపోయినట్లు పేర్కొంది. ఈ



గణాంకాలు జగన్ హయాంలో పాడిపరిశ్రమ ఎదుర్కొన్న సంక్షోభానికి అద్దంపడుతున్నాయి. ఇదే సమయంలో ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత డెయిరీ రంగానికి కేంద్రం భారీ స్థాయిలో ప్రోత్సాహం అందిస్తున్న ట్లు లోక్‌సభలో వెల్లడైంది. ముఖ్యంగా నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డెయిరీ డెవలప్‌మెంట్ (వీూణణ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.115.65 కోట్లను మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. గతంలో ఇదే పథకం కింద కేవలం రూ.6 కోట్లే కేటాయించగా.. ప్రస్తుతం ఆ మొత్తాన్ని దాదాపు 19 రెట్లు పెంచడం గమనార్హం. అంతేకాకుండా పశుసంవర్ధక మౌలిక వసతుల అభివృద్ధి నిధి కింద కూడా ఏపీకి కేటాయింపులు పెరిగాయి. ఈ పథకం ద్వారా రూ.6.57 కోట్ల నిధులను అందించినట్లు కేంద్రం వెల్లడించింది. మరోవైపు పశువుల్లో వ్యాధుల నివారణ, ఉచిత టీకాల కార్యక్రమాల అమలు కోసం రూ.75.96 కోట్లను విడుదల చేసినట్లు తెలిపింది. రాష్ట్రంలో డెయిరీ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. రైతుల ఆదాయం పెంచడంతో పాటు పాల ఉత్పత్తినీ గణనీయంగా పెంచే లక్ష్యంతో పలు కార్యక్రమాలు అమలులో ఉన్నాయని కేంద్రం స్పష్టం చేసింది.

మెగా డీఎస్సీ పిల్‌లో జోక్యానికి ఏపీ హైకోర్టు నిరాకరణ



అమరావతి, ఆగస్టు 4): మెగా డీఎస్సీ 2025పై సీబీఐ విచారణకు ఆదేశించాలంటూ వైసీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వేసిన పిల్‌లో జోక్యానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టునిరాకరించింది. స్పోర్ట్స్ కోటా వల్ల నష్టపోయిన అభ్యర్థులు నేరుగా కోర్టుకు ఎందుకు హాజరుకావడం లేదని ప్రశ్నించింది. బాధిత అభ్యర్థులు నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు భయపడుతున్నారనే వాదనతో ఏకీభవించలేమని తెలిపింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్, నియామకాలను సవాల్ చేస్తూ ఇప్పటివరకు 335 పిటిషన్లు దాఖలయ్యాయని హైకోర్టు పేర్కొంది.ప్రజా ప్రయోజన వ్యాజ్యమనేది చాలా విలువైన సాధనమని ఏపీ హైకోర్టు వెల్లడించింది. రాజకీయ ప్రయోజనాల కోసం దానిని వినియోగించడానికి అనుమతిస్తే పిల్ ఉద్దేశం దెబ్బతింటుందని హెచ్చరించింది. ఈ పిల్‌పై వాదనలు కొనసాగిస్తారా?, ఉపసంహరించుకుంటారా? పిటిషనర్ నుంచి ఇన్‌స్ట్రక్షన్స్ తీసుకొని తమ ముందుకు రావాలని న్యాయస్థానం సూచించింది. ఈ మేరకు వైసీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి న్యాయవాదికి న్యాయస్థానం సూచించింది. మెగా డీఎస్సీ 2025పై సీబీఐ విచారణకు ఆదేశించాలంటూ హైకోర్టులో హైకోర్టులో పిల్ వేసిన విషయం తెలిసిందే.

మంత్రి నారాయణను సన్మానించిన క్రెడాయ్ ఏపీ ప్రతినిధులు



అమరావతి, ఆగస్టు 4 :

మంత్రి నారాయణను క్రెడాయ్ ఏపీ ప్రతినిధులు (మంగళవారం) కలి శారు. మంత్రికి అభినందనలు తెలిపి సన్మా నించారు. భవన నిర్మాణ అనుమతుల్లో నిబం ధనలు సులభతరం చేస్తూ ఇటీవల జీవో నంబ ర్161 జారీ చేసిన విషయం తెలిసిందే. ముని సిపల్ శాఖ నిబంధనలు సరళతరం చేయ డంలో కీలకంగా వ్యవహరించినం దుకు మంత్రి నారాయణను అభినందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగానికి ఎంతో ఊపు వచ్చిందని తెలిపారు.డిక్లరేషన్ విధానం నుంచి సెట్ బ్యాక్‌ల తగ్గింపు వరకూ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని క్రెడాయ్ ఏపీ ప్రతినిధులు వెల్లడించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ వల్లే రియల్ ఎస్టేట్ పరిశ్రమ వృద్ధి చెందిందని కొనియాడారు. తిరుపతి, రాజమండ్రిలో త్వరలో నిర్వహించే క్రెడాయ్ ఎక్స్‌పోకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని మంత్రికి ఆహ్వానం పలికారు. శ్రీనివాసు, జనరల్ సెక్రటరీ దాసరి రాంబాబు, ఇతర ప్రతినిధులు ఉన్నారు.

జలధార పనుల పురోగతిపై పవన్ సమీక్ష



అమరావతి, ఆగస్టు 4 :జల్‌జీవన్ మిషన్ కింద అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా గోదావరి జిల్లాల్లో తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పనుల పురోగతిపై మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్ సమీక్షించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 33 లక్షల మందికి దాహార్తి తీర్చేలా ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు.నిర్దిష్ట గడువులోపు ముఖ్యమైన నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్‌జీవన్ పనుల వేగం పెంచాలని పవన్ సూచించారు. ఇన్‌టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయ ర్లతోపాటు పైప్‌లైన్ల నిర్మాణం వంటి కీలక పనుల పురోగతికి సంబంధించిన వివరాలు ఆర్‌బ్యూఎస్ అధికారులు వివరించారు.తాగునీటి కష్టాలకు చెక్: రూ.3,050 కోట్లతో చేపట్టిన పనులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సాగుతుండడం పట్ల పవన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాన్ని 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించనున్నారు. రెండు ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన 182 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో రూ.1,400 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా సుమారు 13.50 లక్షల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీనికి సంబంధించి ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు.పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో అమరజీవి జలధారకు శ్రీకారం చుట్టామన్నారు. పనులన్నీ నిర్దిష్ట గడువులోపు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ల నిర్మాణానికి సంబంధించి ఇతర శాఖల అనుమతులు పెండింగ్?లో ఉంటే ఆ ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్‌అండ్‌బీ, జాతీయ రహదారి అథారిటీ, పంచాయతీరాజ్ శాఖలు, అవసరం ఉన్న చోట అటవీశాఖలతో సమన్వయం చేసపనుల వేగం పెంచాలని, అదే సమయంలో నిర్మాణ పనుల ఒకుంటూ, పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న తీర ప్రాంత గ్రామాల్లో పనుల వేగం పెంచాలని, అదే సమయంలో నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని పవన్ వెల్లడించారు. నాణ్యతాపరమైన తనిఖీలు స్వయంగా నిర్వహిస్తామని తెలిపారు.

జలాశయాల్లోకి క్రమంగా పెరుగుతున్న వరద నీరు



శ్రీశైలం: ఇన్నాళ్లూ వెలవెల బోయిన జలాశయాల్లోకి క్రమంగా వరద ప్రవాహాలు చేరుతున్న వేళ రైతుల్లో ఆశలు చిగురుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. 100 టీఎంసీల చేరువలో ఉంది. తుంగభద్ర జలాశయానికీ భారీ వరద ప్రవాహం వస్తోంది. గోదావరి నుంచి ఇప్పటికే 306 టీఎంసీల నీరు సముద్రంలోకి కలిసిపోయింది.తీవ్ర ఎల్‌నినో పరిస్థితులతో ఆందోళన చెందుతున్న రైతులకు కృష్ణా ఎగువ జలాశయాలు కాస్త ఆశలు కలిగిస న్నాయి. ఆలమట్టి జలాశయంలోకి ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 178.87 టీఎంసీల నీరు చేరింది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 123.081 టీఎంసీలు, ప్రస్తుతం 119.9 టీఎంసీల మేర నిల్వ చేస్తూ మిగిలిన నీటిని దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ లోకి 92.22 టీఎంసీలు వచ్చాయి. పూర్తి నీటి నిల్వ 33.313 టీఎంసీలే. ఈ జలాశయంలోనూ 29.49 టీఎంసీలు నిల్వ చేసి మిగిలిన నీటిని దిగువకు వదులుతున్నారు.వంద టీఎంసీల చేరువలో శ్రీశైలం జలాశయం: తెలంగాణలోని జూరాల జలాశయం పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు. 7.44 టీఎంసీల మేర నిల్వ చేస్తూ, ఆపై ప్రవాహాన్ని శ్రీశైలానికి వదిలిపెడుతున్నా రు. తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం 93.58 టీఎంసీల నీరు ఉంది. మంగళవారం 100 టీఎంసీలకు చేరుకోనుంది. పూర్తి స్థాయిలో నిండాలంటే 215.807 టీసీఎంసీలకు చేరుకోవాలి. ఎగువ నుంచి లక్షా 60 వేల 537 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. అలమట్టి, నారాయణపూర్, జూరాల జలాశయాలు నిండిపోయి నీరు దిగువకు వదులుతున్నారు.సగం నిల్వలకు దగ్గరగా తుంగభద్ర: తుంగభద్ర జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ 105.788 టీఎసీలు. ప్రస్తుతం 44.19 టీఎంసీలకు చేరింది. నదీ పరివాహక ప్రాంతాల్లో మూడు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శివమొగ్గ జిల్లా శృంగేరి వద్ద తుంగా నది గేట్లన్నీ ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఆ జలాలు నేరుగా తుంగభద్ర నదిని చేరుకో వడంతో జలాశయంలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది.దిగువకు వదులుతు న్నారు.సగం నిల్వలకు రోజూ కనీసం 6 టీఎంసీల వరకు నీటి నిల్వలు పెరుగుతున్నాయి.గోదావరికి భారీగా వచ్చిన వరద: సాధారణంగా ఖరీఫ్ లో గోదావరి డెల్టా వ్యవస్థకు నీటి సమస్యలు ఎదురైన సందర్భాలు అరుదు. ఈ ఏడాది సీలేరు నుంచి బైపాస్ చేసి నీళ్లు మళ్లించాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. జులై తొలి రోజుల్లో గోదావరిలో ప్రవాహం కరవైంది. అయితే జులై చివరిలో గోదావరికి ఎగువ నుంచి వరద ప్రవాహం మొదలైంది.ఈ సీజన్?లో ఇప్పటి వరకు అత్యధికంగా 14 లక్షల 61 వేల క్యూసెక్కుల వరద నీరు ధవళేశ్వరం కాటన్ బ్యారేజీని తాకింది. గోదావరిపై నీరు నిల్వ చేసే అవకాశం దిగువకు వదులుతున్నారు.సగం నిల్వలకు లేకపోవడంతో వచ్చిన నీరు వచ్చినట్టు సముద్రంలోకి వదిలేస్తున్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటి వరకు 14.46 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 306 టీఎంసీల నీరు సముద్రంపాలయ్యింది.

పెద్దపులి మృతి కేసులో ఇద్దరు అనుమానితుల అరెస్ట్



గుంటూరు, ఆగస్టు 4: మార్కాపురం జిల్లా గిద్దలూరు అటవీ డివిజన్, రాచర్ల బీట్‌లో ఉన్న గుండ్లకమ్మ అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతి కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఇద్దరు అనుమానితులను అదుపు లోకి తీసుకున్నారు. గిద్దలూ రుకు చెందిన అంజి, నంద్యా ల జిల్లాకు చెందిన వీరాంజ నేయులును గుంటూ రు జిల్లా మేడికొండూరులో అరెస్ట్ చేశారు. ఆపై వారిద్దరినీ గిద్దలూరుకు తరలించారు. పెద్దపులి మృతిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయిన విషయం తెలిసిందే. పారదర్శక విచారణ చేపట్టాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.20 రోజుల క్రితం మార్కాపురం జిల్లా గిద్దలూరు అటవీ ప్రాంతంలో ఉచ్చులో పడి పెద్దపులి మృతి చెందింది. కొందరు వ్యక్తులు పులి కాళ్లను నరికి గోళ్లను ఎత్తుకుపోవడం కలకలం రేపింది. పులి మరణంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. పెద్దపులి మృతి ఆదోళన కలిగించిందన్నారు. పులి మరణం వెనుక ఉన్న కారణాలను వెలికి తీయాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. పులిది సహజ మరణమా, వేటగాళ్ల దుశ్చర్య, విషప్రయోగం జరిగిందా అనే కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలన్నారు. డిప్యూటీ సీఎం విస్తృతంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.

Edited,Printed,Published and Owend by Mare Chinababu ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001.
Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana.